విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం

మోపిదేవి

చల్లపల్లి

మచిలీపట్నం

పెనమలూరు

కూచిపూడి

పెడన

ఘంటశాల

విశాలాంధ్ర-మోపిదేవి : కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం అని సీపీఐ జిల్లా ఇంచార్జ్ కార్యదర్శి టి.తాతయ్య పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి మోపిదేవికి చేరుకుంది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ బీజేపీ మతతత్వ, కార్పొరేట్ కూటమి దుర్నీతిని ప్రశ్నించడానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. కార్పొరేట్ శక్తులకి ఈ దేశ సంపద మొత్తాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గిస్తామని హామీలిచ్చి నేడు హామీలను తుంగలో తొక్కరని విమర్శించారు. యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తామని నిరుద్యోగులను నమ్మబలికి నేడు ఉన్న ఉద్యోగాలను ఊడ బికుతున్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలైన విమానాలు, ఓడరేవులు, ఎల్ఐసి, హైవేలు, ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని దుయ్యబట్టారు. రైతులకు గిట్టుబాటు ధరను రెట్టింపు చేస్తామని చెప్పి రైతులందరూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకురావడం బీజేపీ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. సీపీఎం నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడుతూ దేశ సంపదను మొత్తం మోదీ దత్తపుత్రులైన అదాని అంబానీలకు దోచిపెడుతూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఇద్దరు గుజరాతీలు అయినా మోదీ, అమిత్‌షాలు, దేశ సంపదను అమ్ముతుంటే మరో ఇద్దరు గుజరాతీలు, అదాని, అంబానీలు కొనుక్కుంటున్నారని విమర్శించారు. ఈ మతోన్మాద బీజేపీ నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలపై భారాలు వేస్తుందని విమర్శించారు. పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరు కారుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, పార్టీ నాయకులు రావి ప్రభు ప్రసాద్, డొక్కు శ్రీనివాసరావు, కోదాటి నాగయ్య, లంక నాగమల్లి, ప్రభాకర్‌రావు, సీపీఎం నాయకులు యద్దనపూడి మధు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలపై భారాలు... దేశ సంపద కార్పొరేట్ల పరం..

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదలపై భారాలు మోపుతూ..దేశ సంపదను మోదీ కార్పొరేట్లకు కట్టబెడుతున్నారనీ.. తొమ్మిదేళ్ల మోదీ పాలన అంబానీ..ఆదానీలకే మంచిరోజులను తెచ్చిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహరావులు తెలిపారు. బీజేపీని సాగనంపుదాం... దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ.. సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేపట్టిన ప్రచార భేరి గురువారం చల్లపల్లి చేరింది. చల్లపల్లి ప్రధాన సెంటర్లో జరిగిన సభలో సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ప్రజలందరికీ మంచి చేస్తానని.. మంచి రోజులు తీసుకువస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రజలను వంచించారని తెలిపారు. 9 ఏళ్ల మోడీ పరిపాలనలో ఆదాని.. అంబానీలకు మాత్రమే మంచి రోజులు వచ్చాయని పేద ప్రజలకు మంచి రోజులు రాలేదని తెలిపారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు భారంగా మారేలా ధరల పెరుగుదల ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు గ్యాస్ ధరలు పెరిగిపోయనీ.. రూ.430 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.1150 పెట్టి కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దేశంలో రైతాంగం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటోందనీ.. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక.. కర్షక వర్గాలకు మోదీ తీరని అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు వూడిగం చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో ఆదాని ఆస్తి 50వేల కోట్లు అయితే తొమ్మిదేళ్ల మోడీ పాలనలో 16 లక్షల కోట్లకు ఆస్తి పెరిగిందని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనీ.. మహిళలకు..మైనార్టీలకు.. దళితులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల్లో బీజేపీ యేతర ప్రభుత్వాలను పడకొట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్ట పెడుతూ మతోన్మాద పోకడలతో లౌకికవాదుల అణచివేత లక్ష్యంగా సాగుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్ర బెనర్జీ, సిపిఐ నాయకులు మాలెంపాటి కోటేశ్వరరావు, మల్లు పెద్ది బోసు, డొక్కు శ్రీను, నక్క శ్రీనివాసరావు, లంక నాగమల్లి, కోదాటి నాగయ్య, సిద్ధాబత్తుల వాసు, సిపిఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, ఎండీ. కరీముల్లా, బండి ఆదిశేషు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్దె దించాలి

విశాలాంధ్ర-పెనమలూరు : మతోన్మాద, నిరంకుశ విధానాలు అమలు చేస్తున్న ప్రధాని మోదీని గద్దె దించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమయ్య అన్నారు. ప్రచార భేరిలో భాగంగా గురువారం సీపీఐ, సీపీఎం పెనమలూరు నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో తాడిగడప సెంటర్‌లో కామ్రేడ్ మున్నంగినరసింహారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలు కాలంగా కేంద్రంలో పరిపాలిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలసమస్యల పరిష్కార విషయంలో విఫలమైయిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాబోయే 2024 ఎన్నికల్లో మరల అధికారం చేజికించుకోవాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ దేశంలో రైతాంగం గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ రైతుల సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, బీఎస్ఎన్ఎల్, విద్యుత్ రంగం. వాడరేవులు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కారు చౌకగా కొంతమంది కార్పొరేట్ కంపెనీలకు అమ్మేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచార బేరి సందర్భంగా రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పడే కూటమికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సభలో సీపీఎం నాయకులు త్రిమూర్తులు,మస్తాన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మోదీని గద్దె దింపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నియంతృత్వ మతోన్మాద పాలన పాలనకు వ్యతిరేకంగా మోదీని గద్దె దింపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ, సీపీఎం తలపెట్టిన ప్రచారభేరిలో భాగంగా ఈనెల 14వ తేదీన నుంచి 30వ తేదీ వరకు తలపెట్టిన ప్రచార భేరిలో కార్యక్రమం భాగంగా గురువారం స్థానిక నారాయణపురంలో ఇంటింటికి కరపత్రాలు పంచి సభ నిర్వహించారు. ఈ సభలో సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు, కొడాలి శర్మ, బోరా సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓడుగు రత్నకుమారి, సీహెచ్ రాజేష్‌రావు, జై రావు, అరుణ యోనస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర-కూచిపూడి : దేశ సంపదను దోపిడీ పాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని తిప్పికొట్టే సమయం ఆసన్నమవుతుందని వామపక్ష నేతలు హెచ్చరించారు. సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈనెల 14వ తేదీ నుంచి కొనసాగుతున్న ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా గురువారం మొవ్వ మండలంలోని నిడుమోలు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టారు. ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ వంటి సౌకర్యాలు అన్ని పార్లమెంటు సాక్షిగా విభజన హామీలు హామీలు ఇచ్చారని, వీటిలో ఏ ఒక్క దానికి ఈ తొమ్మిది సంవత్సరాల అమలు జరపక పోవటం దురదృష్టకరమన్నారు. వీటిని అమలు చేయకపోగా రాష్ట్రానికి ఆగిపోతున్న విశాఖ ఉక్కుని ఆదానీకో, జిందాల్కో, మరో కార్పొరేట్ రాంబందుకో కట్టబెట్టాలని చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రకు రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అంటూ ఉందని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితులలో దేశంలో, అలుగుబంటున్న చీకట్ల నుండి బయటపడడానికి ప్రజానీకం ఉవ్వెత్తున కదలి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎం నడుం బిగించి ముందుకు వచ్చాయన్నారు. వామపేక్షనేతలకు అండగా కదలి వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని దేశ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడుకోవాలని కోరారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, అనగారిన వర్గాల రక్షణ కోసం, ప్రజాస్వామ్య హక్కుల కోసం, పౌర హక్కుల రక్షణ కోసం, విశాల లక్ష్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొడ్డు నాంచారయ్య, ఖాతాలు, సీపీఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, సీనియర్ కామ్రేడ్ మద్దుల బసవయ్య, ఉప్పలపు వెంకటాద్రి, పెదముత్తేవి శాంసన్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆ గ్రామంలో ప్రచార భేరీ కరపత్రాలను పంపిణీ చేసిన నాయకులు ప్రచార భేరి బహిరంగ సభను నిర్వహించారు.

నిరంకుశ విధానాలు అలంభిస్తున్న మోదీని గద్దె దింపాలి

విశాలాంధ్ర-పెడన: మతోన్మాద, నిరంకుశ విధానాలు అమలు చేస్తున్న ప్రధాని మోదీని గద్దె దించాల్సిన అవసరం ఉందని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి తుమ్మా కొండయ్య అన్నారు. పెడన పట్టణం 22, 23 వార్డులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కుర్మ విగ్నేశ్వరరావు, సీపీఎం నాయకులు వి. జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు గోరు రాజు, పంచల నరసింహారావు, ఉట్ల. పేరయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

మోదీని గద్దె దించాలి

విశాలాంధ్ర-ఘంటశాల: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీని వెంటనే గద్దెదించాలని సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని శ్రీకాకుళం మీదుగా సీపీఐ ప్రచార యాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలను మొత్తం ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేటర్లకు రెడ్ కార్పెట్ వేస్తూ బడుగు బలహీన వర్గాలను అట్టడుగున పడేస్తున్న ప్రధానమంత్రి మోదీని వెంటనే గద్దె దించాలని ప్రచార యాత్ర చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

దాసరికి తాతయ్య నివాళి

విశాలాంధ్ర-మోపిదేవి : దేశ్‌కి బచావో! మోదీకి హఠావో!! బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరి గురువారం అవనిగడ్డ నియోజవర్గానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ఇంఛార్జి కార్యదర్శి టి.తాతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా దాసరి నాగభూషణరావు 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పేదల హక్కుల కోసం పోరాడిన దాసరి

విశాలాంధ్ర-గన్నవరం : పేదల హక్కులకై రాష్ట్రంలో దాసరి నాగభూషణం పోరాడాడని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కమాల ఉమామహేశ్వరవు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం కామ్రేడ్ దాసరి నాగభూషణం 15వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరవు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి నాయకుడుగా ప్రముఖ పాత్ర వహించిన దాసరి 1955లో నూజివీడు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 55వ ఎన్నికలో నూజివీడు నుండి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. 1964 నవంబర్ 12న సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసారు. 1971, 97,80 సంవత్సరంలలో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేశారన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి పేదల హక్కుల కోసం పని చేసారు. భారతీయ మజ్దూర్ యూనియన్ నిర్మాణంలో కూలి దండు నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గన్నవరం కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, రమేషుబాబు, సీహెచ్ వెంకటేశ్వరరావు, గోళ్ల రామచంద్రరావు, తొలుత దాసరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.

ముగిసిన గురుకులం కూచిపూడి నాట్య వర్క్‌షాప్

విశాలాంధ్ర-కూచిపూడి : సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ సహకారంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో కూచిపూడి శ్రీ సిద్దేంద్ర యోగి నాట్యకళా పీఠంలో ఈనెల 23వ తారీకు నుంచి నిర్వహించిన గురుకులం కూచిపూడి నాట్య వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు గురువు కూచిపూడి నాట్య కళాకారిణి, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళా రత్న మంజు భార్గవి (శంకరాభరణం ఫేం)కు గురు పూజ నిర్వహించారు. కూచిపూడి నాట్య కళా పీఠం ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాథ శాస్త్రి (మృదంగం)లు కళాభివేయడం తరఫున ఆమెను శాలువ జ్ఞాపకలతో సత్కరించారు.

మా నమ్మకం నీవే జగనన్న: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మీకు, మాకు, మనందరికీ జగనన్న ఒక్కరే నమ్మకమని, ప్రజాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలతోనే సాధ్యమని, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. వెంట్రప్రగడలో సర్పంచి అప్పికట్ల ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ గ్రామ ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించటానికి సచివాలయాల పరిధిలో వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారధులతో ప్రతి ఒక్క పథకం పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ, పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు మండవ దేదీప్య, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, తహసిల్దార్ వరికూటి నాగభూషణం, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, ఎంపీటీసీలు వేమూరి మోహన్, జాజుల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు జాజుల హనుమంతరావు, సర్పంచులు నాగదేసి సుబ్రహ్మణ్యం, పాతూరి రమేష్, ప్రత్తిపాటి హర్షవర్ధన్, పునుకొల్లు శివరాం ప్రసాద్, కొమ్మ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక స్టేషన్ ఎస్ఐ పల్లా నాగ కళ్యాణి కార్యక్రమును పర్యవేక్షించారు.

క్రికెట్ క్రీడాకారులకు బహుమతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నం నేషనల్ కాలేజీ గ్రౌండ్స్‌లో గురువారంతో ముగిసిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలలో సిఎస్‌కె చిట్టిపాలెం, ఆర్‌సిబి జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీలో సిఎస్‌కె చిట్టిపాలెం గెలుపొందింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ హ్యూమన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్, ఉమ్మడి కృష్ణా జిల్లా దివ్యాంగుల ప్రెసిడెంట్ అమ్మిరెడ్డి రజినీ గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా ట్రోఫీ, రూ.20 వేలు, రెండవ బహుమతిగా ట్రోఫీ రూ.10 వేలు అందించారు. అమ్మిరెడ్డి రజిని సహాయ సహకారాలతో ట్రోఫీలు, బరిగె అయ్యప్ప, బరిగె చిరంజీవిల సహకారంతో రూ.10 వేలు పంపిణీ చేశారు.

గ్రామస్తుల సహకారం అభివృద్ధికి మూలం



విశాలాంధ్ర-పమిడిముక్కల: పల్లెల్లో గ్రామస్తుల సహకారం వుంటే ఎలాంటి పనైనా సాధించ వచ్చుని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. గురువారం హనుమంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రెండు అదనపు తరగతి గదులకు ఆట స్థలం అభివృద్ధి కి ఎమ్మెల్యే కైలే భూమి పూజ చేశారు.శ్రీ గోవింద రాజన్.వి.మోమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వంగివరపు శరత్ (అమెరికా) కాగా వారి తల్లి జ్ఞాపకార్థం పాఠశాలకు రెండు అదనపు తరగతి గదులు,రూ.27 లక్షలు ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు.గ్రామస్తుల వంతు గా రూ.4.83 లక్షల విలువైన 8 సెంట్లు స్థలం మరియు పోరంకి వెంకటేశ్వరరాజు, శొంఠి వెంకటేశ్వరరావు తదితరులు రూ.12లక్షల విలువైన 20 సెంట్లు స్థలాన్ని పాఠశాల కు ఏర్పరచారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఓ. బి.శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తహశీల్దార్ డి. రాజ్యలక్ష్మి సర్పంచ్ కలపాల రాంబాబు యంపిపి కాసాని వేద సుప్రజా వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు పార్టీ మండల కన్వీనర్ వై.గణేష్ బాబు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి కాలంలో పిల్లలపై శ్రద్ధ పెట్టాలి : సీఐ కనకరావు



విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం దావాజీగూడెం ఏలూరు కాలం వద్ద, గురువారం గ్రామానికి చెందిన సుమారు పదిమంది పిల్లలు, పూర్తిస్థాయిలో ప్రవహిస్తున్న ఏలూరు కాలువలో పిల్లలు దుకటం, ఆటలాడటం అటువైపు వెళుతున్న గన్నవరం సిఐ పి కనకారావు గమనించి, వెంటనే అక్కడ ఆగి పొంచిఉన్న ప్రమాదం గురించి పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులను స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వేసవి కాలం కావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. సి ఐ మాట్లాలకు వెంటనే పిల్లల తల్లిదండ్రులు సంతోషించి సిఐ కి కృతజ్ఞతలు తెలిపి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటామని తెలిపారు.

దుర్గగుడిపై బయోటాయిలెట్లు ఏర్పాటు

-కొండపై కెనరా బ్యాంక్ ఏటిఎం ఏర్పాటు
-సాయంత్రం 100 మందికి అన్నదానం
-పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆలయ పాలక మండలి సమావేశం గురువారం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి మీటింగ్ హాలు నందు సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ పాలక మండలి సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. వేసవి దృష్ట్యా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. అన్నదాన భవనం, ప్రసాదం పోటుకి త్వరలోనే టెండర్లకు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కొండపై కెనరా బ్యాంక్ ఏటిఎం ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఇక సాయంత్రం సమయంలోనూ అన్నదానం 100 మందికి నిర్వహించాలని నిర్ణయించామని, భక్తుల సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. మరోవైపు భక్త జన దర్బార్ ప్రతి నెలా రెండవ గురువారం నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. దుర్గగుడి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా క్యూ లైన్ల నిర్మాణం కోసం రూ.13 కోట్లతో టెండర్లు ఆహ్వానించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు బుడ్డా రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, దేవిశెట్టి బాలకృష్ణ, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామ సీత, అల్లూరి కణష్టవేణి, కొట్టడి వేదకుమారి, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కల్యాణి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు మరియు ఈఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన మచిలీపట్నం విద్యార్థినికి సన్మానం



విశాలాంధ్ర-మచిలీపట్నం : ఇంటర్ ద్వితీయలో 1000కి 985 మార్కులతో రాష్ట్రంలో అకౌంట్స్, టెక్సటేషన్ గ్రూపులో ప్రథమర్యాంక్ సాధించిన కె. రిజ్వానాని గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యాపకులు కళాశాల అభివృద్ధి కమిటీ ఘనంగా సన్మానిచారు. నిరుపేద కుటుంబంలో పుట్టి కరోనాలో తండ్రిని కోలుపోయిన మనోదైర్యంతో దాతలు సహకారం తో చదువుకుని నేటి యువతరంకే రిజ్వానా ఆదర్శంగా నిలిచిందని వక్తలు అన్నారు. అందుకు కృషి చేసిన అధ్యాపకులు ఎల్ హరనాథ్‌బాబు ని మున్నవర్‌కి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనందకుమార్ కళాశాల ఆభివృద్ధి కమిటీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు, మెంబెర్స్ అడ్వకేట్ లంకిశెట్టి బాలాజి, అర్బన్ బ్యాంకు చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరావు అధ్యాపకులు పలుగున్నారు. రూ.3500 నగదు బహుమతి అందచేశారు.

విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారు

విశాలాంధ్ర-మచిలీపట్నం : లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చుని భగీరథ మహర్షి నిరూపించారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. భగీరథ మహర్షి జయంతి వేడుకలను కలెక్టర్ ఛాంబర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, మహర్షి భగీరథుడు మహా జ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరని అన్నారు. అకుంఠిత దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నయినా లెక్కచేయకుండా అనుకున్నది సాధించేవారిని భగీరథునితో పోలుస్తారని, ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నయినా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని ఈనాటికి చెప్పుకుంటామని నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్ ఇడి, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ ఏ. శ్రీనివాసరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై. ఇందిరా, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, వాణిజ్య విభాగ అధ్యక్షులు కోటిరెడ్డి భీమారావు, జి.వేమారావు, ముద్ర బోయిన వీరయ్య, ఉమ్మడి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో రౌడీజం లేకుండా చేస్తా : రావి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో దుర్మార్గుల అరాచకాలను అరికట్టడానికి, రౌడిజం లేకుండా చేసేందుకు నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక 14వ వార్డులోని పంచవటికాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమన్ని వార్డు ఇన్‌చార్జి ముళ్ళపూడి రమేష్‌చౌదరి అధ్యరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి ఇంటింటీకి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, టిడిపి నేతలు శొంటి రామకృష్ణ, పంద్రాజు సాంబయ్య, గోవాడ శివ, షేక్ జానీ, మజ్జాడి నాగరాజు, తదితరలు పాల్గొన్నారు.

పాలంకిపాడులో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పాలంకి పాడు గ్రామంలో గురువారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమై లక్ష రూపాయలు ఆస్తి నష్టం సంభవించిందని ఫైర్ ఆఫీసర్ కే వెంకటేశ్వరరావుతెలిపారు. గ్రామంలోని కొమ్ము చంటి (సంజీవరావు భార్య) కి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నేడు సీపీఐ-సీపీఎం బహిరంగ సభ

విశాలాంధ్ర-విజయవాడ : దేశ్‌కి బచావో! మోదీ హఠావ!! నినాదంతో బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలను నిరసిస్తూ పాతబస్తీ కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్‌లో శుక్రవారం సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ప్రచార భేరి ముగింపు సందర్భంగా బహిరంగ సభ జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ సభ్యులు, సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రభుత్వ సంస్థలను కాపాడాలంటే బీజేపీని గద్దె దించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఎన్నో వీరోచిత పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తూ తనకు అనుకూలమైన కార్పొరేట్స్ కట్టబెడుతున్న బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పి కొట్టి, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు దేశాన్ని కాపాడుకునేందుకు బీజేపీని అనివార్యంగా గద్దె దించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల సీపీఐ, దక్షిణ మధ్య రైల్వే ప్రజానాట్యమండలి, మండల ఏఐటీయూసీ, రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార భేరి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనా విధానాలను ఎండగట్టి బీజేపీని వదిలించుకోవాలనే లక్ష్యంతో సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన దక్షిణ మధ్య రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ మెయిన్ గేట్ వద్ద వేల కరపత్రాలను పంచి ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మైలవరం నియోజకవర్గం బుడ్డి రమేష్, సీపీఐ ఇబ్రహీపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వర రావు, ప్రజా సంఘాల నాయకులు శాఖమూరి రంగారావు, సయ్యద్ మైసూర్ అలీ, జీవీ రత్నం, బి వెంకటేశ్వరరావు, వంజ దివ్య వదిన, శ్రీనివాసరావు, షేక్ సుభాని, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ స్థలం వైసీపీ కార్యాలయ నిర్మాణానికి ఇవ్వటం

వెలంపల్లి అవినీతికి పరాకాష్ట

విశాలాంధ్ర-విజయవాడ : కార్మిక శాఖకు చెందిన స్థలాన్ని వైసీపీ కార్యాలయ నిర్మాణానికి ఇవ్వటం వెలంపల్లి అవినీతికి పరాకాష్ట అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వర రావు అన్నారు. విద్యాధపురం లేబర్ డిపార్ట్మెంట్‌కు చెందిన 5,300 గజాల స్థలాన్ని వైసీపీ కార్యాలయం నిర్మాణానికి కేటాయించడాన్ని నిరసిస్తూ సీపీఐ-సీపీఎం ఆధ్వర్యంలో విద్యాధరపురం ఉప్పలపాటి సుబ్బరాజు భవన్ వద్ద గురువారం "నిరసన దీక్ష జరిగింది. ఈ దీక్షలో పాల్గొన్న జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గట్టు వెనక ప్రాంతం లేబర్ డిపార్ట్మెంట్ స్థలాన్ని 5,300 గజాలు సంవత్సరానికి రూ. 1000 చొప్పున 33 సంవత్సరాలు లీజుకి ఇవ్వటానికి, వైసీపీ పార్టీ కార్యాలయం నిర్మాణంకు ఎమ్మెల్యే ప్రతిపాదన చేయటం దుర్మార్గం అన్నారు. . పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రజల అవసరాల కోసం పని చేస్తున్నాడా? ప్రభుత్వ స్థలాలని కారు చౌకగా తాను అధికారం చెలాయిస్తున్న పార్టీ కార్యాలయ నిర్మాణ కోసం పని చేస్తున్నాడా? అని నిలదీశారు. ప్రజలకి ఇల్లు లేక ఇబ్బంది పడుతూ టిట్కో ఇళ్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున పట్టించుకోని వెలంపల్లి ప్రభుత్వ స్థలాన్ని అడుగుతున్నాడని ప్రశ్నించారు. చెరువు సెంటర్ నుంచి ఆర్టీసీ వర్క్ షాప్ వరకు రోడ్డు ఉందని ఆ రోడ్డు ప్రధానంగా ఈ రోడ్డు విద్యాధరపురం భవానిపురం వెళ్లటానికి నడవటానికి అవకాశం ఇవ్వాలని ఆర్టీసీ వారిని అనేక దఫాలుగా కోరినా అనుమతి ఇవ్వలేదు సరికదా బారికేడ్లను పెట్టారని తెలిపారు. ఈ లేబర్ స్థలంలో వైసీపీ పార్టీ ఆఫీసు నిర్మాణానికి ఆర్టీసీ వారు ఎలా అనుమతులు ఇచ్చారు? నిలదీశారు. ప్రభుత్వ స్థలాలలో పార్టీ ఆఫీసుల నిర్మాణం అనేది విజయవాడ నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. కొత్త సంప్రదాయానికి వెలంపల్లి దీనికి ఆద్యం పోస్తున్నాడని ఆరోపించారు. ఈ అంశంపై వేలంపల్లి శ్రీనివాసరావును వైఖరికి ఆగ్రహావేశాలు వ్యక్తం చేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను కార్పొరేటర్ గా ఈ లేబర్ డిపార్ట్మెంట్ స్థలంలో స్టేడియం నిర్మించాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. మూడుసార్లు శంకుస్థాపన చేశారు శిలాఫలకాలు వేశారని గుర్తు చేశారు. సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ వైసీపీ ఆఫీసు నిర్మాణం కోసమే సితారా సెంటర్ టర్నింగ్ లో ఉన్నటువంటి స్థలంలో 761 జీవో విడుదల చేశారు. అది హైవేకి అనుసంధానంగా ఉందని ప్రభుత్వం వారు వద్దని చెప్పిన నేపథ్యంలో లేబర్ డిపార్టుమెంట్ స్థలానికి మార్చిఉంటారని చెప్పారు. లేబర్ డిపార్ట్మెంట్ స్థలంలో పార్టీ ఆఫీసులు కట్టకుండా డిగ్రీ కళాశాల, హాస్పిటల్స్, కమ్యూనిటీ హాల్స్, నిర్మాణం చేపట్టాలని కోరారు. . పార్టీ ఆఫీసు స్థలాలకి ప్రభుత్వ స్థలాలు కేటాయించడం ఇది సరైన పద్ధతి కాదని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆందోళనకి పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, స్థానిక డివిజన్ సీపీఐ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, బి. వీరాంజనేయులు, సహాయ కార్యదర్శులు వై జోసఫ్, ఏ. సూరిబాబు, ఎ.వి. రంగారావు, రాయన గురునాథం, సీపీఎం స్థానిక నాయకులు శేషు మణి, సూరిబాబు, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు లంకా గోవింద రాజు, కె భార్గవ్, లంకే సాయి, ఎం.సాయి కుమార్, అఖి, అయ్యప్ప తదితరలు పాల్గొన్నారు.

చిన్నారి బలవన్మరణానికి కారణమైన వినోద్ జైన్‌కు ఫోక్సో కోర్టు జీవిత ఖైదు హర్షం

- సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ : 15 మాసాల క్రితం విద్యాధరపురం లోటస్ అపార్ట్మెంట్లో వినోద్ జైన్ లైంగిక వేధింపులకు గురై అపార్ట్మెంట్ పై నుండి దూకి బలవన్మణం చెందిన చిన్నారి కేసులో పోక్సో కోర్టు వేగవంతంగా న్యాయవాదులు న్యాయ విచారణ జరిపి జీవిత ఖైదు విధించడం పట్ల సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. కామాంధుడికి జీవిత ఖైదు విధించడం ద్వారా ఎవరైనా బాలబాలికల హత్యాచారాలు, లైంగిక వేధింపులకు పాల్పడిన వినోద్ జైన్ కేసే గుణపాఠం కావాలని కోరారు. కేసుకు సంబంధించి న్యాయ విచారణలో న్యాయం కోసం పోరాటం చేసిన చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను దోనేపూడి శంకర్ అభినందించారు. ప్రత్యేకించి చిన్నారి తరపున వాద ప్రతివాదనలు వినిపించి న్యాయాన్ని గెలిపించిన ప్రముఖ న్యాయవాది అడుసుమల్ల నాగేంద్రబాబు అండ్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు. బలవర్మరణం మరణం చెందిన చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో దోనేపూడి శంకర్‌తో పాటు చేతివృత్తిదారుల సంఘ రాష్ట్ర నాయకులు బుద్ధారపు వెంకట్రావు, రాచాకుల శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు లంక గోవిందరాజులు, రజక సంఘ ఐక్యవేదిక కార్యదర్శి కుందేటి వీర వెంకటేశ్వరరావు, శ్రీ సాయి, కొండపల్లి చిన్న తదితరులు ఉన్నారు.

ముగిసిన జి రాధాకృష్ణమూర్తి అంతిమయాత్ర

పాల్గొన్న సీపీఐ, ఏఐటీయూసీ, కార్మిక, ఉద్యోగ సంఘాల శ్రేణులు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామంలో బుధవారం మృతి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు, ప్రముఖ కార్మిక నేత జి. రాధాకృష్ణమూర్తి అంతిమయాత్ర, అంత్యక్రియలు గురువారం ముగిశాయి. బంధు మిత్రులు, ఉద్యోగ, కార్మిక సంఘాల శ్రేణులతో కొండపల్లి లోని ఆయన స్వగృహం నుండి బయలుదేరి అంతిమ యాత్ర ప్రధాన వీధుల గుండా హైవే రోడ్ పై గల రెడ్ ట్రాక్ వద్దనున్న స్మశాన వాటిక వరకు సాగింది. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు జి. బాలకృష్ణ, కుమార్తె రాధిక, అల్లుడు గంగరాజు, రాధకృష్ణమూర్తి బంధువులు గుంటూరు పట్టణ సీపీఐ నాయకులు జి సురేష్, జి సుధాకర్, సుగుణ, జి గోపాలకృష్ణ, కడియం సుబ్బారావు, శంకర్రావు, ప్రభాకర్ రావులతోపాటు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, ఇబ్రహీపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ యల్లమందరావు, జిల్లా అధ్యక్షులు కొండపల్లి అప్పారావు, సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ, కొల్లి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ తరఫున దేవినేని కిషోర్ కుమార్,డాక్టర్ దేవదాస్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక వెనిగళ్ళ మురళి మోహన్,వైసీపీ నాయకులు మిక్కిలి శరభయ్య, టీడీపీ నాయకులు చుట్టుకుదురు వాసు, మల్లంపూడి శీను, వీటీపీఎస్ ఉద్యోగులు, జోసెఫ్, రెడ్డమ్మ, మురళి, శ్రీనివాసరావు, రాంబాబులతో సహా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోరాటయోధుడు 'దాసరి'

విశాలాంధ్ర-తిరువూరు: ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరాటయోధుడు కామ్రేడ్ దాసరి నాగభూషణరావు అని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య అన్నారు. స్థానిక సుంకర వీరభద్రరావు భవన్ లో గురువారం దాసరి 15వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి కృష్ణయ్య దాసరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న దాసరి నాగభూషణ రావు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని కృష్ణయ్య తెలిపారు. 1975 విజయవాడ లో జరిగిన సీపీఐ పదో జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి గా మహాసభల విజయవంతానికి విశేషమైన కృషి చేసిన దాసరి, సీపీఐ జిల్లా, రాష్ట్ర, జాతీయ కార్యదర్శిగా కూడా పార్టీ బలోపేతానికి ఎనలేని సేవలు అందించారని కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, పార్టీ నాయకులు కొత్తపల్లి సుందరరావు, ఉదయ్, ముత్తయ్య, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఏకొండూరులో...



మండలంలోని సీపీఐ చీమలపాడు గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం భూపోరాట యోధుడు కమ్యూనిస్టు దిగ్గజం దాసరి నాగభూషణరావు 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ఆర్ దాసరికి పేదలంటే ప్రాణమని ఏదైనా సమస్యవచ్చి ఆయన వద్దకు వస్తే అప్పటికప్పుడు ఏ అధికారితో మాట్లాడాలో మాట్లాడి పరిష్కరించేవారని అన్నారు. జీవితకాలమంతా భూమిలేని నిరుపేదలకు భూమి దక్కాలని అందుకు ఎర్రజెండా చేతబట్టి ప్రత్యక్షంగా భూ పోరాటం చేసి పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కలిగిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. తను పార్లమెంట్ సభ్యునిగా ఉన్న కాలంలో తన ఎంపీ నిధుల నుండి మండలంలో కంభంపాడులో జూనియర్ కాలేజికి రూ.3 లక్షలు కేటాయించి కాలేజీ నిర్మాణానికి సహకరించారని, అలాగే అదే గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ పేరుతో ఏర్పాటు చేసిన కాలనీకి కరెంట్ నిమిత్తం రూ.లక్ష గొల్లమందల గ్రామంలో స్కూల్ భవానికి రూ.1.50 లక్షలు తండాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.1.50 లక్షలు, చీమలపాడులో సిఎస్ఐ స్కూల్ భవన నిర్మాణానికి రూ.1.50 లక్షలు, కమ్యూనిటీ హాల్‌కి రూ.1.50 లక్షలు, రామచంద్రపురంలో కమ్యూనిటీ హాల్‌కి రూ.1.50 లక్షలు ఇచ్చి వాటి నిర్మాణానికి సహకరించారని అన్నారు. పజాప్రతినిధి ఎలా ప్రజలకు సేవచేయాలో నేటితరానికి తెలియజేప్పిన నిజమైన కమ్యూనిస్టు పార్టీ నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎమ్ హేమలత, మణికుమార్, పివరలక్ష్మి, ఎస్‌కె కరీముల్లా, జి సన్నీ, పి జమలయ్య పాల్గొన్నారు.

1 నుంచి కూలీ రేట్లు పెంచడం లేదు

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నీలకంఠం శివ ప్రసాద్ వివరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మే 1 తేదీ నుండి జగ్గయ్యపేట నియోజకవర్గంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మేస్త్రీలకు, కూలీలకు కూలీరేట్లను పెంచటం లేదని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) అధ్యక్షులు నీలకంఠం శివ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మేస్త్రికి రోజుకి రూ.3 వేలు అలాగే కూలీకి రోజుకి రూ.1500 పెంచుతున్నట్లు జగ్గయ్యపేట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) పేరుతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కోదాడలోని ఒక ప్రెస్‌లో కరపత్రాలు ముద్రించి కోదాడ, జగ్గయ్యపేటలలో పంచిపెట్టారని, ఈ విషయాన్ని జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ కరపత్రంతో మా యూనియన్ కి ఎటువంటి సంబంధం లేదని, ఎవరో అజ్ఞాత వ్యక్తులు యూనియన్‌ని డ్యామేజ్ చేసేందుకు ఇటువంటి తప్పుడు కరపత్రాలు ముద్రించి పంచుతున్నారని ఇది క్షమించరాని విషయమని ఆవేదన వ్యక్తం చేసారు. ఆ వ్యక్తులు ఎవరో త్వరలో తెలుసుకుని చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటువంటి చర్యలను యూనియన్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవన నిర్మాణ యజమానులు ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని, ప్రస్తుతం ఇస్తున్న ప్రకారమే మే 1 నుండి కూడా కూలీ రేట్లు ఇవ్వగలరని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

చోరీ కేసులో ఐదుగురి అరెస్ట్

3 కేజీల వెండి, 30 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులోని ఐదుగురు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 కేజీల వెండి, 30 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు శిరీస్ కంపెనీలో కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న సీహెచ్.ఇందుశేఖర్ వర్మ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బృందావన కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయన నివసిస్తున్న ఇంటిపక్కనే ఉన్న తన ఓనర్ ఇల్లు ఉంది. దానిని కూడా ఆయనే చూస్తూ ప్రతి రోజు ఉదయం లైట్స్ ఆఫ్ చేయడానికి వచ్చే సమయంలో ఈనెల 24వ తేదీన రాత్రి వేసిన లైట్లు ఆపివేసేందుకు వచ్చి చూడగా అప్పటికే ఇంటి తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. అనుమానం వచ్చి లోనికి వెళ్లి చూడగా లోపల దేవుడి దగ్గర, బీరువాలో ఉండాల్సిన వెండి, బంగారపు వస్తువులు కనిపించలేదు. దీంతో ఆయన దొంగతనం జరిగిందని బావించి కృష్ణలంక పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డీసీపీ విశాల్ గున్ని పర్యవేక్షణలో సౌత్ ఏసీపీ డాక్టర్ బీ.రవికిరణ్ ఆధ్వర్యంలో కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎంవీ.దుర్గారావు ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పలు బృందాలుగా ఏర్పడి అనుమానితుల కదలికలపై నిఘా పెట్టిరు. ఈ నేపధ్యంలో ఈనెల 26వ తేదీన కృష్ణలంక ఇన్స్పెక్టర్‌కు వచ్చిన సమాచారం మేరకు రాణీగారితోట కనకదుర్గ వారధి డౌన్ వద్ద అనుమానితులైన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించారు. వారిచ్చిన సమాచారం మేరకు కృష్ణలంక రాణీగారితోట ప్రాంతానికి చెందిన పాత నేరస్తులైన ముప్పిడి యాదగిరి, అదే ప్రాంతానికి చెందిన దుర్బెసులు కరిముల్లా, దేవిరెడ్డి మహేష్, మైలమూరి పేరుబాబు, కృష్ణలంక భ్రమరాంబ పురం ప్రాంతానికి చెందిన పెద్ద అన్నారావులను అదుపులోకి తీసుకున్నారు. వీరు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈనెల 20వ తేదీన రాత్రి బృందావన కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిని గమనించి తాళం పగలగొట్టి లోపల ఉన్న బంగారం, వెండి వస్తువులను దొంగిలించినట్లు తెలిపారు. మరుసటి రోజు యాదగిరికి పాత మిత్రుడయిన దేవిరెడ్డి మహేష్‌ను కలిసి దొంగిలించిన వెండి, బంగారపు వస్తువులను అమ్మితే వచ్చిన డబ్బులో సగం ఇస్తామని మహేష్‌తో ఒప్పందం కుదుర్చుకుని, దొంగిలించిన వస్తువుల్లో కొన్ని మహేష్‌కు ఇచ్చి అమ్మని చెప్పారు. అనంతరం కరిముల్లా మేనమామ అయిన మైలమూరి పీరుబాబును కలిసి పూర్తి విషయం తెలిపి అమ్మగా వచ్చిన డబ్బుల్లో సగం వాటి ఇస్తామని చెప్పగా పేరుబాబు తన మిత్రుడయిన పెద్ద అన్నారావును కలిసి చోరీ సొత్తును అమ్మిపెట్టాలని చెప్పటంతో వాటిని కరిగించారు. ఈ క్రమంలో పోలీస్‌లు నిందితులను, అమ్మడానికి ప్రయత్నించిన మరో ముగ్గురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 3కిలోల వెండి, 30 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి కేసు విచారిస్తున్నారు.

కొండపల్లిలో ఫీల్డ్ ఎంక్వయిరీ చేసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో రెండవ వార్డు నందు గల సమస్యల గురించి ఉన్నతాధికారులకు స్థానికులు ఫిర్యాదు లు చేసిన నేపథ్యంలో, కొండపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న, సబ్ కలెక్టర్ అతిథి సింగ్ గురువారం ఫీల్డ్ ఎంక్వయిరీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అతిథి సింగ్ ఒక గంటకు పైగా ఏబీఎం కాలనీ మొత్తం కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. ఏబీఎం కాలనీలో రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మించాలని, నీటి వసతి కల్పించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, స్థానికులు సబ్ కలెక్టర్ ను కోరారు. ఈ పర్యటనలో మున్సి పాలిటీ ఏఈ, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీ కౌన్సిల్ సమావేశం ఏకపక్షం

సమావేశం నుంచి టీడీపీ సభ్యులు వాకౌట్.. అధికార, విపక్ష సభ్యుల మధ్య అరుపులు, కేకలతో దద్దరిల్లిన హాల్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఎక్కడా జరగని రీతిలో ఏకపక్షంగా జరిగింది. విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గురువారం జరిగింది. తొలత ప్రశ్నోత్తరాల అవర్ సందర్భంగా పలు అంశాలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాడీవేడీగా చర్చ జరిగింది. అనంతరం ఏజెండాలోని అంశాలపై కౌన్సిల్‌లో చర్చకు పెట్టారు. దీంతో అధికార, విపక్షాల సభ్యుల మధ్య వాడీవేడీగా చర్చ జరిగి సభ ఒక్కసారిగా వేడెక్కింది. అధికార పక్షం సంఖ్యా భలంతో విపక్షాలపై ప్రతి చిన్న విషయానికీ ఇరుచుకుపడుతూ, ఏజెండాలోని పలు విషయాలపై విపక్షాల చర్చకు అడ్డు తగులుతూ సభలో గందర గోళం సృష్టించారు. సభలో అరుపులు కేకలతో కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది. మేము ఏమి చేసినా చెల్లుబాటవుతుందిలే అనే దోరణితో అధికార పక్షాలపై విరుచుకుపడుతూ విపక్ష సభ్యులైన టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలబండ్ల బాలస్వామి, మరో టీడీపీ సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వరరావు(చంటి), సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబును సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మేయర్ ఆదేశించారు. దీనికి నిరసనగా మిగిలిన టీడీపీ సభ్యులు సభను వాకౌట్ చేశారు. దీంతో ప్రజా సమస్యలు కౌన్సిల్‌లో చర్చలేకుండనే ఏజెండాలోని పలు అంశాలను ఆమోదించుకోవటం గమన్వర్హం. దీంతో ప్రతి పక్షాలైన టీడీపీ, సీపీఎం సభ్యులు కౌన్సిల్ హాలు ముందు బైటాయించి నిరసన తెలిపారు. వైసీపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కౌన్సిల్‌లో సీపీఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలు కన్నా వైసీపీకి స్వార్ధ ప్రయోజనాలే మిన్నగా ఉన్నాయని, లేబర్ కాలనీలోని 2 ఎకరాల ప్రభుత్వ స్థలంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చెయ్యాలని కౌన్సిల్లో మేయర్‌ను ప్రశ్నించినందుకు తనను సస్పెండ్ చేసి బలవంతంగా బయటికి పంపించారని తెలిపారు. వైసీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటుకు ఆమోదించుకున్నన వైసీపీ పాలపక్షం వేలాది మంది విద్యార్థుల ప్రభుత్వ కళాశాల భవిష్యత్తును గాలికి వదిలేసిన ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ భాగ్యలక్ష్మి. నగరాభివృద్ధిని ఆటంక పరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి వంత పాడుతున్నారని విమర్శించారు. మేయర్; అధికార పార్టీ ఎమ్మెల్యేలు కలిసి పేదల ఇళ్ల స్థలాలను నగరానికి 30 కిలోమీటర్లు ఊరు అవతల ఇచ్చి నగర నడిబొడ్డులో వైసీపీ పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసుకోవటాన్ని ప్రశ్నించినందుకు సభ నుంచి భయటకు పంపారన్నారు. 14 ఆర్థిక సంఘం సమయం అయిపోయినప్పటికీ నిదులు రాబట్టడంలో పాలక పక్షం పూర్తిగా వైఫల్యం చెందిదని విమర్శించారు. వైసీపీ పాలనలో నగరం అదోగతి పాలైందని, అవినీతి, అరాచకాలతో నగరంలో పాలన సాగుతున్న నేపథ్యంలో పాలక పక్షంపై కౌన్సిల్‌లోపల, భయట పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్మేలు వి.శ్రీనివాసావు, ఎం.విష్ణువర్ధన్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర ప్రజాప్రతినిదులు, వివిధ శాఖల అన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మోడరన్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం

విశాలాంధ్ర-విజయవాడ : జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో మోడరన్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు .జూనియర్ ఇంటర్ ఎంఇసి విభాగంలో మోడరన్ అకాడమీ విద్యార్థి సి.హెచ్.సంజన (హాల్ టికెట్ నెం.2305127078)- 489 మార్కులు, ఎ. మిశ్రీత (హాల్ టికెట్ నెం. 2305110881) - 484 మార్కులు మరియు జీవీఏ శ్రీవాత్సవ్ (హాల్ టికెట్ నెం. 2305134222) - 484 మార్కులు సాధించారు . జూనియర్ ఇంటర్మీడియేటలో మోడరన్ అకాడమీ విద్యార్థులు 88.7 శాతం ఉత్తీర్ణత సాధించారు . సీనియర్ ఇంటర్ ఎంఇసి విభాగంలో పి. సాయి ఫణీంద్ర (హాల్ టికెట్ నెం. 2305218193) - 976 మార్కులు, ఎస్. శ్రావణి (హాల్ టికెట్ నెం.2305221000) - 975 మార్కులు, కె. వెంకట విష్ణు ప్రియా (హాల్ టికెట్ నెం. 2305238850) - 965 మార్కులు, పి. దీపికా (హాల్ టికెట్ నెం. 2305235674) - 964 మార్కులు మరియు ఎస్.దేవిశ్రీ (హాల్ టికెట్ నెం.2305232992) - 960 మార్కులతో అపూర్వ ప్రతిభ కనబరిచారు .సీనియర్ ఇంటర్‌లోనూ మోడరన్ అకాడమీ విద్యార్థులు 94.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు హాజరైన మొత్తం విద్యార్థులలో 41 శాతం మందికి 900 కి పైగా మార్కులు రావటం విశేషం . కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో అధిక శాతంలో మోడరన్ అకాడమీ విద్యార్థులకు 99 మార్కులు రావటం సంచలనం .మాథెమాటిక్స్ లో 100 కు 100 మార్కులు సాధించి రికార్డు సాధించారు. సివిక్స్‌లో కూడా విద్యార్థులు 97 మార్కులు సాధించి అద్భుతంగా రాణించారు. 37 సంవత్సారాలుగా సుంకర పాపారావు ఆధ్వర్యంలో కామర్స్ విద్యారంగంలో అసాధారమైన ఫలితాలు సాధిస్తున్న మోడరన్ అకాడమీ విద్య సంస్థ వరసగా విజయ పరంపర కొనసాగిస్తుంది. ఈ అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందుకు కారణమైన మా అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

అభ్యుదయ దాతృత్వంతో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర బాలికల కన్వీనర్ మోతుకూరి అభ్యుదయ తన పుట్టినరోజు పురస్కరించుకుని బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చల్లపల్లి బంగ్లా సమీపంలో భగత్ సింగ్ చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులకు నిత్యం మజ్జిగ, మంచి నీళ్ళు పంపిణీ చేస్తున్నారు. ఈ సేవకు స్పందించిన అభ్యుదయ తన దాతృత్వంతో గురువారం నాడు నిర్వహించగా సీపీఐ నగర కార్యదర్శి మాజీ కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ప్రముఖ వ్యక్తుల జయంతి వర్ధంతి సందర్భంలో డబ్బు వృథా చేయకుండా ప్రజా హిత కార్యక్రమాల కోసం ఖర్చు చేయాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మందగళ్ళ సాయికుమార్ మాట్లాడుతూ త్వరలో 90వ ఒడిలోకి ప్రవేశిస్తున్న ఏఐఎస్ఎఫ్ చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటుందన్నారు. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో చారిత్రక అంశాలను తొలగించి కాషాయకరణ చేస్తూ ఉన్నారని ఇది తిరోగమన చర్యేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్, సీపీఐ నగర నాయకులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, ఆర్ పిచ్చయ్య, విద్యార్థి యువజన సమాఖ్య ల నాయకులు లంకె సాయి కుమార్ , అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

పరవశింపచేసిన చిత్ర గీతాలాపన



విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని,జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కౌతాపూర్ణానందం కళావేదికపై జరిగిన చిత్ర గీతాలాపన ఆద్యంతం శ్రోతలను పరవశింపచేస్తూ సాగింది. గాయని గాయకులుగా స్వాతి, శ్రీదుర్గా నాగమణి,మీనాకుమారి, లక్ష్మీతులసి, షబన, విజయశ్రీ, ఆశయ్య, శివశర్మ, డేవిడ్ రాజు, రాజేష్, శివశంకర్, ఎం రాజు, రమణబాబు తదితరులు షిరిడి యే మా పండరీపురం, నన్ను ఎవరో తాకిరి, అందాల ఓ చిలుక, శేషశైలవాస, సందెపొద్దులకాడ, అబ్బనీ తీయని దెబ్బ, తిరుమల మందిర సుందర వంటి ఇత్యాది పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి తిరువూరు పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు కొత్తపల్లి సుందరరావు నగర పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఈ మేరకు నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులను కలిసిన ఆయన ప్రతి వేసవిలో పట్టణ ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న నగర పంచాయతీ ఈ ఏడాది వీటిని ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. 50వేలు పైచిలుకు జనాభా కలిగిన తిరువూరు డివిజన్ కేంద్రానికి పలు గ్రామాల నుంచి వచ్చే ప్రజలు మంచినీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చలివేంద్రాలు ప్రారంభించాలని కోరారు.

వైసీపీనే అని నమ్మకమేంటని అడుగుతున్నారు

ఎమ్మెల్యే ఎదుట దంపతులు ఆగ్రహం... ఆక్రోశం

విశాలాంధ్ర-చల్లపల్లి : వికలాంగురాలినైన తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తారని ఆశపడి అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయానికి నాలుగుసార్లు వస్తే మిమ్మల్ని కనీసం కలవనీయలేదనీ.. మీరు వైసీపీనే అని నమ్మకమేంటని అడిగారని చల్లపల్లి దళితవాడకు చెందిన కోటేశ్వరమ్మ.. రాజు దంపతులు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు ఎదుట తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. చల్లపల్లి 3వ సచివాలయంలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు పాల్గొన్నారు. దళితవాడలో కోటేశ్వరమ్మ ఇంటి ముంగిటకు వెళ్లిన ఎమ్మెల్యేతో ఆమె భర్త రాజు మాట్లాడుతూ, తాము వైసీపీకి చెందినప్పటికీ మిమ్మల్ని కలవటానికి కుదరటంలేదనీ, ఆఫీసుకు వస్తే మీరు పార్టీయేనా అని అడుగుతున్నారని తెలిపారు. ఇంటిలో నుంచీ బయటకు వచ్చిన కోటేశ్వరమ్మ భీమామిత్ర ఉద్యోగాలు ప్రభుత్వం నిలిపివేయటంతో వికలాంగురాలైన తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తారనే ఆశతో అవనిగడ్డలోని కార్యాలయానికి నాలుగుసార్లు వచ్చాననీ, లెటరు కూడా పెట్టాననీ, మేము పార్టీ వాళ్లమైనా మాకు ఎవరూ అండగా నిలబడలేదని తెలిపారు. మిమ్మల్ని కలవనివ్వలేదనీ, అదేమంటే మీరు వైసీపీ అని నమ్మకమేంటని చివాట్లు పెట్టారని వాపోయారు. పార్టీకి పనిచేశాం కాబట్టే ధైర్యంగా రాగలిగామనీ, వేరే పార్టీ అయితే ఎలా వచ్చేవారమని ప్రశ్నించారు. వేరే పార్టీవాళ్లూ వదిలేసి, మీరూ వదిలేస్తే ఎలాగని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ, నా దగ్గరకు వచ్చేవారు తెలుగుదేశమా, కాంగ్రెస్సా, వైసీపీనా అని తాను అడగననీ, వారి ఇబ్బందులను బట్టే మాట్లాడతానన్నారు. నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటున్నాను.. మీరు ఆఫీసుకు వచ్చినప్పుడు నేను ఉన్నానో లేదో నాకు తెలియదు.. అని నచ్చచెప్పిన ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాల గురించి వివరించి అక్కడినుంచీ వెళ్లిపోయారు. రైతుభరోసా, పిల్లల డబ్బులు తమకు రాలేదని కోటేశ్వరమ్మ దంపతులు తెలిపారు. కోటేశ్వరమ్మ దంపతులు ఎమ్మెల్యేను గట్టిగా ప్రశ్నిస్తున్న సందర్భంలో స్థానిక నేతలు జోక్యం చేసుకున్నారు. ఈదశలో ఇరువర్గాల నడుమా మాటామాటా పెరుగుతుండటంతో ఎవరూ మాట్లాడవద్దంటూ పార్టీనేతలకు ఎమ్మెల్యే సర్దిచెప్పి ముందుకు వెళ్లిపోయారు.

ఇంటర్‌లో 'శారద విద్యా సంస్థల' విజయ కేతనం

RAVVALA SINDU SIRI
JR BIPC : 435/440

SIGIRISETTY VARSHITHA
SR MPC : 990/1000

TEJJALA LAKSHMI TEJASWINI
JR MPC : 464/470

ARTHIKA SINGH
JR MPC : 464/470

PATHURI VARNIKA
SR MPC : 989/1000

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఇంటర్ పరీక్షా ఫలితాలలో శారద విద్యాసంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారు. జూనియర్ యమ్.పి.సి విద్యార్థులు ఆర్తికాసింగ్-465/470, టి.లక్ష్మీ తేజస్విని - 464/470, డి. మనశ్విని -464/470, కె.శ్రీహిత మనోజ్ఞ - 464/470, కె. ఐశ్వర్య - 464/470 మరియు జూనియర్ బై.పి.సి విద్యార్థులు ఆర్.సింధుశ్రీ -435/440, ఎ. మధు మేఘన - 434/440, యమ్. లావణ్య - 434/440 మార్కులతో ఉత్తీర్ణులు కాగా, జూనియర్ బై.పి.సి లో 430 మార్కులకు పైగా 15 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ యమ్.పి.సి లో 460 మార్కులకు పైగా 50 మంది విద్యార్థులు ఉన్నారు.సీనియర్ యమ్.పి.సి విద్యార్థులు యస్. వర్షిత - 990/1000 పి. వర్ణిక -989/1000, ఈ యష్మిత - 986 1000, యమ్. కోమలి ప్రియ -986/1000, సీనియర్ బై.పి.సి బి. యశస్విని - 984/1000, పి. లేఖ్యా సాయిశ్రీ - 983/1000, జె.రాజేశ్వరి ప్రవల్లిక 981/1000, వై. శ్రీహిత - 980/1000 మార్కుల ఉత్తీర్ణతతో ఉన్నారని, పరిమిత విద్యార్థులతో ఇంటర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ చూపడం చాలా గర్వకారణంగా ఉందని శారద విద్యాసంస్థల చైర్మన్ డా వై రమేష్‌బాబు అన్నారు. విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ చక్కని ప్రణాళికతో, ఆరోగ్యవంతమైన వాతావరణంలో విద్యార్థులు చక్కగా చదివారని, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలలో ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉత్తమ విద్యా ప్రమాణాలతో కళాశాలలో నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు.క్రమ శిక్షణ ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా శారద విద్యాసంస్థలు పని చేస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి కనబరచి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఆదనపు శిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించామని కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్. కె ప్రసాద్ తెలిపారు. పరీక్షలపై భయంపోగొట్టేందుకు వారంతపు, మాసాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నామని విద్యార్థులందరికీ స్టడీ అవర్స్ నిర్వహించి సబ్జెక్టులపై అనుమానాలను ఆయా సబ్జెక్టు అధ్యాపకులతో నివృత్తి చేయిస్తున్నామని తెలుపుతూ కళాశాల జి.యమ్ జి. వి. రావు విద్యార్థులను అభినందించారు.

గుడివాడ శ్రీచైతన్య కళాశాల విజయ దుందుభి

విశాలాంధ్ర - గుడివాడ : ఇంటర్మీట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ సంవత్సరం 470 మార్కులకు 465 మార్కులతో గుడివాడ శ్రీచైతన్య అత్యధిక మార్కులు సాంధించిన జాజుల వంశీప్రియ, కొల్లి దివ్యకు, 464 మార్కులతో ఇమ్మడిశెట్టి కావ్యాంజలి, మాదిరెడ్డి హర్షనందినిలు, సినియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 988 సాధించిన జోగి నవ్యశ్రీ, 986 మార్కులతో సొలసా జాహ్నవి, సంబంగి ఆశాజ్యోతి, బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 432 మార్కులతో జోగి జ్ఞానకావ్య, జోన్నలగడ్డ చందనచరిష్మలను కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వేణుగోపాలరావు పుష్ప గుచ్ఛాలతో అభినందిచారు. గురువారం స్థానిక పాత కరంట్ ఆఫీస్‌రోడ్డులోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ్య, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ ఏడాధి తమ కళాశాల 94శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులను మంచి భోదన అందించిన అద్యాపక బృందన్ని అభినందిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రథమ స్థానంలో నిలిచిన మొవ్వ జూనియర్ కళాశాల

విశాలాంధ్ర -కూచిపూడి : ఇంటర్మీడియట్ పరీక్షలలో ఆంధ్రప్రదేశ్,లోరెండు సంవత్సరాల పరీక్ష ఫలితాలలోకృష్ణాజిల్లా అగ్రగామిగా నిలవగా, ఉమ్మడి కృష్ణజిల్లాలో ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల ఫలితాలలో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని పూర్వ వైభవాన్ని సంతరింప చేసుకొంది. ఈ విషయాన్ని ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ పెదపూడి రవికుమార్ అధికారయుతంగా ప్రకటించారు. జిల్లాలో సైతం ఆడపిల్లలఉత్తీర్ణత శాతం అధికంగానే ఉంది. ఉమ్మడి కృష్ణ జిల్లాలోని 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం 61.16 ఉత్తీర్ణమి శాతంతో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందుండగా, 51.90%తో విజయవాడ లోని కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ స్థానంలో, అలాగే విజయవాడ వించిపేట లోని ప్రభుత్వ కళాశాల 50% ఉత్తీర్ణతతో మూడో స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో కూడా మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 73.18 ఉత్తీర్ణత శాతంతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, 68.42 ఉత్తీర్ణత శాతంతో కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండో స్థానాన్ని, 64.85 ఉత్తీర్ణత శాతంతో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడో స్థానంలోనూ నిలిచాయి. ఈ సందర్భంగా డి. ఈ. వి.వో గా కూడా కొనసాగుతున్న మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల కథానాచార్యులు బి వి ఎస్ ఆర్ ప్రసాదును ఆ కళాశాలఅధ్యాపకులు అభినందించారు.

ఇంటర్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరువూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తిరువూరు ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆర్ మురళీ కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ ఫిషరీస్ లో జి సాయికృష్ణ సాగర్ 1000 మార్కులకు 941, హెచ్ఈసీ గ్రూపులో ఆదూరి స్వప్న 917 మార్కులు సాధించినట్లు తెలిపారు. తిరువూరు శ్రీనిధి జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో భీమా రోహిత్ 987, బైపీసీలో అంకిరెడ్డి వర్ష 987, సీఈసీ విభాగంలో గంటి ఉమా 946 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తెలిపారు.

భవానీపురం ఎన్ఆర్ఐ విజయభేరి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : బుధవారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో భవానిపురం ఎన్నారై కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ఘనపరిచారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన చంద్ర లిఖిత ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందని అలాగే బైపిసి విభాగంలో జరబన భాగ్యలక్ష్మి 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించినదని, మరియు ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బండికళ్ళ చరిష్మా 432 మార్కులు సాధించారని, కళాశాల ప్రిన్సిపల్ ఎన్ రాంబాబు తెలియజేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈవో చంద్రశేఖర్, డీన్ సూర్యనారాయణ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు

భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో

నేడు "ఔట్ రీచ్ ప్రోగ్రాం"..

విశాలాంధ్ర-కూచిపూడి : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూచిపూడి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం" అవుట్ రీచ్ ప్రోగ్రాం'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ మేనేజర్ జి. సుమతి గురువారం విలేకరులకు తెలిపారు. బ్యాంకు దత్తత గ్రామాల నుంచి ఖాతాదారులు విరివిగా పాల్గొనేఈ కార్యక్రమాన్ని మొవ్వ రోడ్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణం వద్దగల ఎస్ ఎస్ ఎస్ . కళ్యాణమండపం వేదికపై నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు, వ్యాపారస్తులకు?40 కోట్ల చెక్కు పంపిణీ నిర్వహిస్తారని వెల్లడించారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేనిబాలశౌరి, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, జిఎం. ఓం నారాయణ శర్మ, డీజీఎంలు వి హేమ, కె.రంగరాజన్, వి రామయ్య, ఆర్ ఎం. ఫణి రామ్.కుమార్ ఈ కార్యక్రమంలో అతిధులుగా పాల్గొంటారని వెల్లడి చేశారు. ఈ కార్యక్రమానికి ఖాతాదారులు, గ్రామస్తులు, వ్యాపార వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కొత్త ఉత్పాదనలతో డిఫెండర్ శ్రేణి విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : డిఫెండర్ శ్రేణిలో 368 కెడబ్ల్యు డిఫెండర్ 130 వీడబ్ల్యు, డిఫెండర్ 110 కోసం కొత్త హెరిటేజ్ ప్రేరేపిత కౌంటీ ఎక్స్టీరియర్ ప్యాక్ కొత్త డిఫెండర్ 130 అవుట్ బౌండ్ ప్రవేశపెట్టబడినట్లు డిఫెండర్ మేనేజింగ్ డైరెక్టర్ మార్క్ కామెరూన్ ఒక ప్రకటనలో తెలిపారు. కామెరూన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిఫెండర్ 130 అవుట్ బైండర్ అనేది డిఫెండర్ కుటుంబానికి ఎంతో అవసరమైన చేకూర్పు అని అన్నారు.

ఉడాన్ ప్లాట్‌ఫామ్‌పై రిలయన్ క్యాంపా

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ పాన్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ భాగస్వామ్యాన్ని ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. దిగ్గజ పానీయాల బ్రాండ్, 'క్యాంపా' శ్రేణిని, ఉడాన్‌లో రిటైలర్లు, చిన్న కిరాణా స్టోర్‌ల కోసం భారతదేశంలోని అతిపెద్ద ఈబీ2బీ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రారంభంలో, ఆర్సీపీఎల్ యొక్క క్యాంపా పానీయాల శ్రేణి 50 వేల కంటే ఎక్కువ రిటైలర్లు, కిరాణా స్టోర్‌లకు అందుబాటులో ఉంటుందనీ వివరించారు.

వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం లో గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ డాక్టర్ హనుమంత రావు, సిఐ రావి సురేష్ రెడ్డి లు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని సాటివారికి తమ వంతు సహాయ సహకరాలు అందించాలన్నారు. వేసవిలో చలివేంద్రంలో నీటితోపాటు మజ్జిగను ప్రజలకు అందించనున్నట్టు తెలిపారు.అనంతరం పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెప్సీ కొత్త అంబాసిడర్ సమంత

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: పెప్సీ తమ నూతన బ్రాండ్ పొజిషనింగ్ 'రైజ్ అప్, బేబీ! 'కు నూతన చిత్రీకరణను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారంలో, నటి, యూత్ ఐకాన్ దేశవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తి ప్రదాత, సమంత రుత్ ప్రభు కనిపించనున్నారన్నారు. ఈ ప్రచారంతో, సమంత, పెప్సీ తారాలోకంలో ఒకరిగా నూతన బ్రాండ్ అంబాసిడర్ గా మారారనీ వివరించారు.

వైభవంగా ప్రారంభమైన సహస్ర చండీ యాగాలు

-శోభయాత్రను లాంచనంగా ప్రారంభించిన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం వద్ద జరుగుతున్న సహస్ర చండీ యాగాలు గురువారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. శక్తి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు తొలిత 108 మంది ముతైదువలతో పుణ్యనదీ జలాలతో శోభయాత్రను నిర్వహించగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఈ యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఈ యాత్రలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాస్ట్రో గజల్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ చైర్మన్ పునూరు గౌతమ్ రెడ్డి ,సునీత, సుందరి తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్ర వై వి రావు ఎస్టేట్స్ నుండి మంగళ వాయిద్యాలు,కోలాటాలు కోలాహలంతో యాగశాల వద్దకు చేరుకొంది. శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రధాన యాగశాల వద్ద సంకల్ప క్రతువుని నిర్వహించారు. విఘ్నేశ్వర పూజా పుణ్యాహ వచనము, పంచగవ్య ప్రసన,అంకురారోపణ మండపారాధన,మండపపూజా, నీరాజనం, మంతపుష్పం జరిగాయి. ఈ కార్యక్రమంలో విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఋత్విక బృందం 80 మంది వేద మంత్రోచ్చరణ గావించారు.

72 అడుగులు ఎత్తు మహా చండీ కి పూజలు చేసిన మంత్రి కారుమూరి :

దేశంలో మొట్టమొదటి సారిగా 72 అడుగులు ఎత్తులో మహాచండీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి చేపట్టిన సహస్ర చండీ యాగం ప్రాంగణంలో ని మహా చండీ నిలువెత్తు రూపాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సందర్శించారు.ఆయన చండీ పాదాలు వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు,మాస్ట్రో గజల్ శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి, రాంపిళ్ల జయప్రకాష్,తదితరులు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిమంది తరలివచ్చారు. వేలాదిమంది భక్తులకు యాగశాల ప్రాంగణంలో అన్నదానం జరిగింది. సాయంత్రం యాగ ప్రాంగణంలో ముత్యాలంపాడు షిర్డీసాయి మందిరం భక్త బృందం నిర్వహించినశ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ,శ్రీ లలితా సహస్ర పారాయణం భక్తులను మంత్ర ముగ్ధుల్ని చేసింది.

ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

నిరుద్యోగులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గంపలగూడెం : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాల పైన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ కె. నరేష్ శిక్షణ కోసం నిరుద్యోగుల నమోదుపై అవగాహన కల్పించారు. జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, డిజిటల్ మార్కెటింగ్, వాహన సర్వీస్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్ అసిస్టెంట్, ప్లంబర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ అకౌంట్ ఎగ్జిక్యూటివ్ సేల్స్ అసోసియేట్ బ్యూటీ తెరపిస్ట్ మొదలగు కోర్సులు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన ఐదో తరగతి నుండి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులు కలిగిన వారు ఈ కోర్సులకు అర్హులని తెలిపారు. శిక్షణాకాలం మూడు నెలల నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం డిగ్రీ కళాశాలలో శిక్షణ పొందవచ్చునని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. సబిత, సంక్షేమ సహాయకులు, మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణా జిల్లా మధ్య వర్తిత్వ కేంద్రము (మెడిటేషన్ సెంటర్) నందు మీడియేటర్లు గా పనిచేయుటకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని సంస్థ చైర్ పర్సన్ అరుణ సారిక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలియచేసారు. 1) లాయరు (కనీసం 7 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి) 2) రిటైర్డ్ సుప్రీమ్ కోర్ట్, రిటైర్డ్ హై కోర్ట్ ,రిటైర్డ్ జిల్లా జడ్జి లు 3) కనీసం 15 సంవత్సరాల అనుభవం కలిగిన నిపుణులు లేదా రిటైర్డ్ సీనియర్ బ్యూరోక్రాట్లు లేదా రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు,అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి బయోడేటా, కాన్సెంట్ లెటర్ తో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆఫీస్, జిల్లా కోర్ట్ భవనములు, కృష్ణా, మచిలీపట్టణం నందు అన్ని పనివేళలలో దరఖాస్తు అందజేయవచ్చునన్నారు వచ్చేనెల మూడవ తారీఖున ఆఖరి తేదీగా నిర్ణయించడమైనది.

రాగి జావా పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం లో స్థానిక బాలురోన్నతా పాటశాల క్రీడా మైదానం గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పంచాయతీ కార్యాలయ ఆవరణలో కార్మికులకు రాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో క్రీస్తుపూర్వం నాటి నుంచి వినియోగంలో ఉన్న చిరుధాన్యాల ఆహారంలో రాగులు ఒకటి అని తృణధాన్యాలైన రాగులలో కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కొవ్వు పదార్థాలు అధికంగా ఉన్నాయి. దీంతో పాటు బీ విటమిన్లు,ఐరన్ సమృద్ధిగా ఉన్నాయి. రాగులు చాలా మేలు చేస్తాయని ఆమె అన్నారు.ఇంతటి బలవర్ధకమైన పానీయాన్ని అందిస్తున్నా గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి సేవలు ప్రశంసనీయం అని ముందుగా వారికి అభినందనలు తెలియజేస్తూ వారు చేస్తున్న మంచి కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ పాస్ట్ ప్రెసిడెంట్ దేవరపల్లి విక్టర్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకయ్య,ఫిజికల్ డైరెక్టర్ ధనియాల నాగరాజు,అంతర్జాతీయ వాకర్స్ జిల్లా కేబినెట్ సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు,వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, వాకర్స్ రాజు మాస్టర్, గుడిపాటి రామ్ బాబు,అనిల్,వెంకట్రావు,భాను ప్రకాష్,టెలిఫోన్ సుబ్బా రావు, జె.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాదనలో భగీరథ అకుంఠిత దీక్ష, పట్టుదలే నిదర్శనం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఘోర తపస్సు చేసి దివి నుంచి భువికి గంగను తీసువచ్చిన భగీరధుని అకుంఠిదీక్ష, లక్ష్యా సాదనను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. భగీరథ మహర్షి జయంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గురువారం భగీరథ చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాదారమైన గంగను దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరదుడన్నారు. అనేక యుగాల నుంచి మరుగున పడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని, ఆదర్శ భావాలను నేటి తరం స్మరించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహనీయుల జయంతిలను నిర్వహిస్తోందన్నారు. ఏదైనా పనిని సంకల్పించినప్పుడు అపర భగీరధునితో పోలుస్తామని, వజ్ర సంకల్పంతో లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దృఢ సంకల్పంతో ఎంతటి కష్టమైన పనినైనా సాదించవచ్చని ఆయన చరిత్ర గుర్తుకు తెస్తుందన్నారు. ఆయన పరోపకారమనే మరో లక్షణం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని కొనియాడారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం.రుక్మాంగదయ్య, కలెక్టర్ పేషీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చవద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సర్పంచ్‌లుగా ఎన్నికైన తాము ఎనో ఆశలతో అధికారం చేపట్టామని అయితే నిధులు రాకపోవటంతో ఎటువంటి అభివృద్ధి చేయలేక ప్రజల్లో దోషులుగా నిలబడుతున్నామని తమను ఉత్సవ విగ్రహాలుగా మార్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు తెలిపారు. గురవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ సమస్యల మీద ఈనెల 17న ఢిల్లీ వెళ్లి అక్కడ కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రిని కలసి 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్లు రావాల్సి ఉందని, ఆ నిధులను విడుదల చేయాలని కోరామన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత పంచాయితీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డా.జాస్తి వీరాంజనేయులు,సర్పంచ్‌లు ధర్మరాజు,వర్రి శ్రీదేవి,మన్నే నాగరాజు,అల్లు విజయకుమార్, ఏ స్వామి,అల్లాబక్ష,తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన పనులు సత్వరమే పూర్తి చేయాలి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వరాజ్య మైదానంలో ఎంతో అద్భుతంగా నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో మిగిలిన పనులను సత్వరమే పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్థానిక పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణం, అంబేద్కర్ పానులను కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ ఫాత్, ల్యాండ్ స్కెఫ్, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని ఆదేశించారు. అద్భుతమైన ఈ ప్రాజెక్ట్‌లో ఎక్కడా పొరపాట్లు లేకుండా నిర్మాణం జరగాలని సూచించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం సమయంలోపు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపీ ఐఐసీ అధికారులు, కేపీసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఉమ్మడి దేవరపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గంపలగూడెం : రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ .రక్షణ నిధి అన్నారు. ఆయన గురువారం నాడు మండలంలోని ఉమ్మడి దేవరపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, అమలు చేస్తున్న ఘనత వైయస్సార్ పార్టీ ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగులముడి. శ్రీలక్ష్మి, జడ్పీటిసి కోట.సశామ్యూల్, ఎంపీడీవో ఎర్రమల. పిచ్చిరెడ్డి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు. నర్సారెడ్డి ,కాపూరి .వినయ్ కుమార్, గోగులముడి .చెన్నకేశవరెడ్డి, చావా. వెంకటేశ్వర రావు వంగల .వైకుంఠం, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.